నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

## మెడనొప్పి వేధిస్తుందా..



★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-315042

## సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

## WANTED

jobs Apply Now!

★Jobs for Females Exp/ No Exp. with Fluency in English, Hindi, Telugu, Proven Computer Skills. Executive Assistant/ Web Designer/ Digital Marketer/ Telecallers. Call RK 6300071947.
NTW-00

★ మీరు మీ గ్రామంలో 10th , ఇంటర్, డిగ్రీ, చదివి ఖాళీగా ఉన్నారా? ఈ అవకాశం మీసోసం. సంప్రదించండి।। సెల్: 6281277956
NTK-322140

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

## REAL ESTATE



★రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర।। సెల్: 9381128358
NTK-316683

## CHANGE OF NAME

I, SANDHYA RANI KALAKUNTLA (New Name), previously called SANDHAYA RANI AITHA (Old Name), and residing at H.No. 5-11-25/A, Naim Nagar, Opp: Indian Gas Office, Hanamkonda Mandal, Hanumakonda Dist.- 506009, T.S., India. and solemnly declare.

## PLOT FOR SALE

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

## వ్యవసాయ భూమి అమ్మబడును

★రెండు ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. Near: వంగపల్లి క్రాస్ రోడ్, గ్రామం: లక్ష్మీపూర్, పరకాల-హుజురాబాద్ హైవే, మం. కమలాపూర్, జిల్లా: హనుమకొండ. సెల్: 8121374317.
NTW-00

## FLATS FOR SALE



★2 x 3 BHK Luxury Flats for Sale Behind Circuit House & Vikas Nagar, Road No. 11. Loan Facility Available. Cell: 7382332244, 7799320832
NTW-321472

## CHANGE OF NAME

★I, CHEPURI SARDAR VENKANNA (Old Name) S/o. CHEPURI KRISHNAMURTHY, R/o. H.No. 8-3, Raghavapur, Siddipet District - 502107, T.S., have changed my name as CHEPURI VENKAT, S/o. CHEPURI KRISHNAMURTHY (New Name).
NTW-00

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565




కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్



బీజేపీ జిల్లా నాయకుడు బొమ్మర ఎల్లగౌడ్‌కు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే

# కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలే..

- **ఆరు గ్యారెంటీలను కర్ణాటక రాష్ట్రంలో ఎందుకిస్తలేరు?**
- **బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలి**
- **శంకర్‌నాయక్‌ను భారీ గెలిపించాలి**
- **మంత్రి సత్యవతిరాథోడ్**

నెల్లికుదురు, నవంబర్ 18 : అధికారంలోకి రాక ముందే అహంకారంతో రైతులకు మూడు గంటల కరెంట్ చాలంటూ మాట్లాడిన కాంగ్రెస్ నేతలను నమ్మితే నిండా ముంచుతారని, అభివృద్ధిలో వందేళ్లు వెనక్కిపోతామనే విషయం మరవొద్దని గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమశాఖల మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. బీఆర్ఎస్ మహబూబాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మీతో కలిసి శనివారం మంత్రి మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెరుమాండ్ల నరేందర్‌గౌడ్ ఇంట్లో కార్యకర్తలతో, మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ.. వంద మందికి ఒకరు ఇన్‌చార్జిగా ఉండి, ప్రతిరోజూ వారిని కలిసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని, అలాగే కాంగ్రెస్‌కు ఓటేస్తే జరిగే పరిణామాలను తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 55 ఏళ్లలో చేసిన అభివృద్ధిని, తెలంగాణ రాష్ట్రంలో కేవలం పదేళ్లలో జరిగిన అభివృద్ధి బేరీజు వేసుకోవాలన్నారు. నాడు ఎండ కాలం వస్తే మహిళలు వ్యవసాయ బావుల నుంచి తాగునీళ్లు తెచ్చుకునేటోళ్లని, నేడు మండుటెండల్లో సైతం ఎస్సారెస్పీ జలాలు గలగలా పారుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేని టీ పీసీసీ అధ్యక్షుడు రైతులకు 3 గంటల కరెంట్ చాలంటున్నాడు.. మూడు గంటల కరెంట్‌తో ఒక్కమడి కూడా తడవదనే కనీస జ్ఞానం లేని కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునుగుతామన్నారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటున్న కాంగ్రెస్, అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ పాలనలో పదేండ్ల పాలనలో ఒక్క బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలోనే రూ.12 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయన్నారు. గతంలో పల్లెలు ఎట్లుండె.. ఇప్పుడు ఎట్లున్నయో ఆలోచించి ప్రజలు ఓటేయ్యాలన్నారు. వలస పార్టీలను నమ్మి భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రతి పనికి ఢిల్లీ నుంచి అనుమతి రావాలన్నారు. నిత్యం మీలో ఒకడిగా ఉంటున్న బానోత్ శంకర్‌నాయక్‌ను పెద్ద మనుసుతో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి, మాజీ ఎంపీ సీతారాంనాయక్, జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఆర్‌బీఎస్ మండల కో ఆర్డినేటర్ కాసం లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేశ్, నెల్లికుదురు సర్పంచ్ యాదగిరిరెడ్డి, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కే విజయ్‌యాదవ్, కుమార్, బ్రాహ్మణకొత్తపల్లి సర్పంచ్ చింతకుంట్ల యాకన్న, ఉపసర్పంచ్ యాకాంతంగౌడ్, గ్రామ అధ్యక్షుడు బొల్లు మురళి, వార్డు సభ్యులు కారం ప్రశాంత్, చింతకుంట్ల యాకయ్య, పిడుగు యాకయ్య, నాయకులు లింగమూర్తి, అంజయ్య, తాళ్ల సమ్మిరెడ్డి, రాంరెడ్డి, మోహిన్‌పాషా, నరేందర్, వెంకన్న, మాజీ సర్పంచ్‌లు సోమయ్య, బుచ్చి రాములు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నెల్లికుదురు మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామ మాజీ సర్పంచ్, బీజేపీ జిల్లా నాయకుడు బొమ్మర ఎల్లగౌడ్ ఆ గ్రామ ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఎల్లగౌడ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జామాతండాకు చెందిన వైఎస్సార్‌సీపీ నెల్లికుదురు మండల అధ్యక్షుడు గుగులోత్ యాకూబ్‌నాయక్ ఆ పార్టీ ముఖ్యకార్యకర్తలు 50 మందితో కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లిగూడెం సొసైటీ చైర్మన్ పొనుగోటి దేవేందర్‌రావు, మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్‌యాదవ్, జామాతండా సర్పంచ్ గుగులోత్ మౌనికాశ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బానోత్ భీముడు, రత్తిరాం తండా సర్పంచ్ గుగులోత్ బిక్కూనాయక్, నాయకులు కర్ర శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పలయ్య, యాకూబ్, రాజన్న, సుందర్, రాజు, రాందాస్, సురేశ్ పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

దంతాలపల్లి, నవంబర్ 18 : ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామంలో ముఖ్యకార్యకర్తలతో ఆమె మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేసి ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించా లన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి సీతా మహాలక్ష్మీ, సర్పంచ్ సుష్మాగౌడ్, ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రామచంద్రయ్య, చిట్టి రమేశ్‌రెడ్డి, అశోక్, జెనిగల వెంకన్న, తెప్ప అశోక్, కొత్తపల్లి సుమన్, ఆశోక్, యాకయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

- **ఎన్నికల్లో వారికి సరైన గుణపాఠం చెప్పాలి**
- **బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి**

ఏటూరునాగారం, నవంబర్ 18 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శనివారం ఆమె మండలంలోని చిన్నబోయినపల్లి, కొండాయి, మల్యాల, కొత్తూరు, భూటారం, ఎక్కెల గ్రామాల్లో ప్ర చారం చేశారు. ఏటూరునాగారంలో భారీ ర్యాలీ నిర్వ హించి ఎర్రమ్మగుడి, ముస్లింవాడ, బొడ్రాయి సెం టర్లతో పాటు గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే విస్మరించిందన్నారు. కాంగ్రెస్‌కు తాత ముత్తాతలు కూడా ఓట్లు వేశారని, ఏనాడైనా వా రు గ్రామాల్లో కనీసం రోడ్లయినా వేశారా అని ప్రశ్నించారు. నా తండ్రి పోడు భూములు కొట్టిస్తే నాకు రాజకీ య పునర్జన్మ ఇచ్చిన కేసీఆర్ ఆ భూములకు పట్టాలు ఇచ్చారన్నారు. రాబోయే రోజుల్లో గిరిజనేతరులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 24 గంటల కరెంటు ఇస్తున్నప్పటికీ మూడు గంటలు చాలు అని ధనసరి అనసూయ అంటున్నదని ప్రజలకు వివరించారు. స్వపక్షం, విపక్షమనే తేడాలేకుండా అందరికీ రైతుబంధు, కల్యాణలక్ష్మి పథకాలను అమలు చేసింది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. ప్రభుత్వం తనకు నిధులు ఇవ్వడం లేదని సీతక్క ప్రచారం చేస్తున్నదని, కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎలా పంపిణీ చేశావంటూ నాగజ్యోతి ప్రశ్నించారు. పార్టీ, నాయకులపై తప్పుడు ప్రచారం, నిందలు వేస్తున్నదన్నారు. మల్యాల, కొండాయి గ్రామాలు వరద ముంపునకు తీరని నష్టం వాటిల్లిందని, ఈ గ్రామాల్లో మోడల్ కాలనీలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వరదల సమయంలో అధికారులను నియమించి సత్వర చర్యలు చేపట్టినట్లు వివరించారు. వారం రోజుల పాటు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆదుకున్నదన్నారు. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్, రోడ్లు, డయాలసిస్, మాతా శిశు సంరక్షణ కేంద్రం కేవలం కేసీఆర్ ఘనతే అన్నారు. బిల్ట్ ఫ్యాక్టరీ తెరిచిన తర్వాత స్థానికులకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో నాసిరకం పనులు చేసి సంపాదించిన కోట్ల రూపాయలు ఎన్నికల్లో ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉందని ఆరోపించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు మా ట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్‌ను మరోసారి పట్టంకట్టాలన్నారు. పేదింటి ఆడబిడ్డ నాగజ్యోతిని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రచారంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, ఎంపీపీ విజయ, జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, నాయకులు మల్లారెడ్డి, సప్పిడి రాంనర్సయ్య, వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి పాల్గొన్నారు.



మల్యాలలో ప్రచారం చేస్తున్న ములుగు అభ్యర్థి నాగజ్యోతి